# 25- జిల్ హిజ్జ తొలి దశ ఘనత - దాని ఆదేశాలు

عن ابن عباس رضي الله عنه قال: قال رسول الله ﷺ: **ما من أيامٍ العمل الصالح فيها أحب إلى الله من هذه الأيام. يعني أيام العشر، قالوا: يا رسول الله ولا الجهاد في سبيل الله؟ قال: ولاالجهاد في سبيل الله، إلاّ رجل خرج بنفسه وماله فلم يرجع من ذلك بشيءٍ**

ప్రవక్త ﷺ ప్రవచించారని, ఇబ్ను అబ్బాస్ రజియల్లాహు అన్హుమా ఉల్లేఖించారుః "**జిల్ హిజ్జ మొదటి పది రోజుల్లో చేసే సత్కార్యాలు ఇతర రోజుల్లో చేసే వాటికన్నా అల్లాహ్ కు చాలా ప్రీతిగలవి**". అల్లాహ్ మార్గంలో పోరాడుట కూడా అంత ప్రీతిగలది కాదా? అని అనుచరులు

ప్రశ్నించగా "**అల్లాహ్ మార్గంలో పోరాడుట కూడా అంత ప్రీతిగలది కాదు. కాని ఏ వ్యక్తి తన ధన, ఆత్మతో పాటు అందులో పాల్గొని, తిరిగి రాకుండా ఉండిపోయాడో (అతని ఈ ఆచరణ మరీ ప్రీతిగలది)**" అని ప్రవక్త ﷺ సమాధానమిచ్చారు.

عن أم سلمة رضي الله عنها أن النبي قال ﷺ: **إذا دخلت العشر وأراد أحدكم أن يضحّي فلا يمسّ من شعره وبشره شيئا.** وفي رواية: **فليمسك عن شعوره وأظفاره.**

ఉమ్మె సల్మా రజియల్లాహు అన్హా ఉల్లేఖనంలో మహాప్రవక్త ﷺ ఇలా తెలిపారుః "**జిల్ హిజ్జ నెల వంక కనపడి మొదటి దశ ప్రారంభం అయితే మీలో ఎవరైనా ఖుర్బానీ ఇవ్వదలుచుకుంటే అతను తన శరీరంలోని వెంట్రుకలు, గోళ్ళు తీయకూడదు**". (ముస్లిం).

## విశేషాలుః

1- జిల్ హిజ్జ మొదటి దశ ఘనత గలది.

2- అందులో సత్కార్యాలు అధికంగా చేయుట అభిలషణీయ.

3- ఖుర్బానీ ఇవ్వదలుచుకున్న వ్యక్తి జిల్ హిజ్జ నెల వంక చూశాక మొదటి దశ గడిసే వరకు తన గోళ్ళు, వెంట్రుకలు తీయకూడదు.